ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 233 | పేజీలు: 4 | వెల: రూ.3/- శనివారం 30 నవంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్



నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్లలో

## తొలి ప్రాధాన్యం

### సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, నవంబర్ 29 (ప్రభాత ఉదయం):** ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అత్యంత నిరుపేదలకు ఫస్ట్ ప్రియారిటీ ఇవ్వాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ముఖ్యంగా దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, సాగుభూమి లేని వారు, పారిశుద్ధ్య కార్మికులు.. ఇలా ప్రాధాన్యత క్రమాన్ని ఎంచుకోవాలని పేర్కొన్నారు. శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విధివిధానాలు, లబ్ధిదారుల ఎంపిక తదితర అంశాలపై హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక సూచనలు చేశారు. తొలి దశలో సొంత స్థలాలున్న వారికే ప్రాధాన్యత ఇస్తుండటంతో అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్న సీఎం రేవంత్.. ఈ విషయంలో గ్రామ కార్యదర్శితో పాటు మండల స్థాయి అధికారులను బాధ్యులను చేయాలని పేర్కొన్నారు. అందుకోసం అవసరమైన సాంకేతికతను వినియోగించుకోవాలని.. ముఖ్యంగా ఇందిరమ్మ యాప్‌లో ఎలాంటి లోపాలు, లోటుపాట్లు లేకుండా ..మిగతా 2లో

# ఐక్యతే మన ఆయుధం

పార్టీలో క్రమశిక్షణ చాలా అవసరం
ఎట్టి పరిస్థితుల్లోనూ
అందరం ఐక్యంగా ఉండాలి
పార్టీ విజయమే తమ గెలుపుగా భావించాలి
పార్టీ బలంపైనే
మన శక్తి ఆధారపడి ఉంటుంది
మూడు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు
ఆశించినట్లుగా లేవు
ఇది భవిష్యత్తులో
కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా మారతుంది
పార్టీ బలోపేతానికి కఠిన నిర్ణయాలు తప్పవు
ఈవీఎంలపై పలు అనుమానాలు ఉన్నాయి
కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు
మల్లికార్జున ఖర్గే
సీడబ్ల్యూసీ సమావేశంలో కీలక నిర్ణయాలు



**న్యూఢిల్లీ, నవంబర్ 29 (ప్రభాత ఉదయం):** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కఠిన నిర్ణయాలు అవసరమని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఉపయోగిస్తున్న ఈవీఎంలపై కూడా పలు అనుమానాలు ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. శుక్రవారం దిల్లీలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని దెబ్బ తగలడంపై కాంగ్రెస్ లోతుగా విశ్లేషిస్తోంది. పార్టీలో ఐక్యత లేకపోవడం, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం వంటివి ఎన్నికల్లో కాంగ్రెస్‌ను దెబ్బకొట్టాయని, ఈ విషయంలో కఠిన క్రమశిక్షణ అవసరమని ఖర్గే అభిప్రాయపడ్డారు. కలిసికట్టుగా పోరాడకుండా, ఒకరిపై ఒకరు విమర్శలు ..మిగతా 2లో

## మండలి ఎన్నికలకు రంగం సిద్ధం

ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్ల స్థానాలకు ఎంపిక మొదలు
ఎమ్మెల్సీ అభ్యర్థిగా మరోసారి సీనియర్ నేత జీవన్‌రెడ్డికే ఛాన్స్
ఏకగ్రీవంగా తీర్మానం చేసిన టీపీసీసీ



**హైదరాబాద్, నవంబర్ 29 (ప్రభాత ఉదయం):** తెలంగాణలో మండలి ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్ల స్థానాలకు ఎంపిక షురూ అయ్యింది. కరీంనగర్-నిజామాబాద్-మెదక్-ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మరోసారి సీనియర్ నేత జీవన్‌రెడ్డికే ఛాన్స్ ఇవ్వాలని తీర్మానం చేసింది టీపీసీసీ. వచ్చే ఏడాది శాసనమండలిలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అందులో ఒకటి గ్రాడ్యుయేట్ కాగా, మరో రెండు టీచర్ల స్థానాలు ఉన్నాయి. గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా మరోసారి సీనియర్ నేత ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేరును ఖరారు చేయాలని కాంగ్రెస్ ముఖ్యనేతలు పార్టీ హైకమాండ్‌ను కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేసింది. గురువారం గాంధీభవన్‌లో జరిగిన ..మిగతా 2లో

## రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ సక్సెస్

సిద్దిపేటలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసిన హరీశ్‌రావు




**హైదరాబాద్, నవంబర్ 29 (ప్రభాత ఉదయం):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్‌ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగి నేటితో 15 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బీఆర్‌ఎస్ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ జరుపుతున్నాయి. ఈ సందర్భంగా అన్ని జిల్లా కేంద్రాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ర్యాలీలు, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. సిద్ధిపేటలో మాజీ మంత్రి హరీష్‌రావు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని రంగదాంపల్లిలో ..మిగతా 2లో

మహారాష్ట్రలో

## ఘోర ప్రమాదం

బైక్‌ను తప్పించబోయి
బస్సు బోల్తా.. 9 మంది మృతి



**గోండియా, నవంబర్ 29 (ప్రభాత ఉదయం):** మహారాష్ట్రలో ఘోర ప్రమాదం జరిగింది. ఓ బైక్‌ను తప్పించబోయి బస్సు బోల్తా పడటంతో 9 మంది మృతి చెందారు. పదుల సంఖ్యలో ప్రయాణికులు గాయపడ్డారు. ఈ ఘటన రాష్ట్రంలోని గోండియా జిల్లాలో చోటు చేసుకుంది. భండారి నుంచి గోండియా వెళుతున్న బస్సుకు కోహ్‌మారా హైవే వద్ద ఎదురుగా బైక్ వచ్చింది. ఈ ..మిగతా 2లో



బోనస్ తీసుకున్న

## రైతుల్లో ఆనందం

బోనస్ వల్ల కష్టపడే రైతులకే ఫలితం దక్కుతుంది
రైతుబంధు కంటే బోనస్సే ఇవ్వాలని రైతుల అభిప్రాయం
రైతులంటే అందరికీ దానం చేసే జాతి
వాతావరణానికి అనుగుణంగా పంటలు పండించాలి
రైతు పండుగ వేదికలో తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, నవంబర్ 29 (ప్రభాత ఉదయం):** రైతులంటే అందరికీ దానం చేసే జాతి అని, వాతావరణానికి అనుగుణంగా అన్నదాతలు పంటలు పండించాలని స్టేట్? అగ్రికల్చర్? మినిస్టర్? తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్‌లో జరిగిన రైతు పండుగ వేదికగా మంత్రి తుమ్మల మాట్లాడారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు మహబూబ్‌నగర్‌కు జీవనాడిగా అభివర్ణించారు. పాలమూరుకు ..మిగతా 2లో

## అసంతృప్తిలో షిండే వర్గం

మహాయుతి నేతల కీలక సమావేశం రద్దు
షిండేకు ఉపముఖ్యమంత్రిపై అసంతృప్తి



**ముంబై, నవంబర్ 29 (ప్రభాత ఉదయం):** మహారాష్ట్ర సీఎం ప్రకటనే తరువాయి అనుకుంటున్న సమయంలో.. ఒక్కసారిగా మహాయుతి నేతల కీలక సమావేశం రద్దవ్వడం హాట్ టాపిక్‌గా మారింది. అయితే అమావాస్య కారణంగానే మహాయుతి మీటింగ్ రద్దైనట్లు తెలుస్తోంది. రెండ్రోజులపాటు శుభముహూర్తాలు లేకపోవడం సమావేశాన్ని క్యాన్సిల్ చేసినట్లు సమాచారం అందుతోంది. ఆదివారం రాత్రి ఢిల్లీ లేదా ముంబై ఈ సమావేశం నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. మీటింగ్ రద్దవ్వడంతో షిండే సతారాలోని తన స్వగ్రామానికి వెళ్లిపోయారు. రెండ్రోజులపాటు అక్కడే ఉండి ఆదివారం నాటి మీటింగ్‌కు ..మిగతా 2లో

# ధ్వని కాలుష్యాన్ని పెంపొందించే వాహనాల సైలెన్సర్ల ధ్వంసం






ధ్వని కాలుష్యానికి కారణం అయ్యే సైలెన్సర్లను ధ్వంసం చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు..

అత్తాపూర్ శ్రీ చైతన్య పాఠశాలలో ట్రాఫిక్ పై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

బుద్వేల్, నవంబరు29(ప్రభాత ఉదయం) ధ్వని కాలుష్యాన్ని పెంచే ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను శుక్రవారం రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు ధ్వంసం చేశారు. మైలార్ దేవుపల్లి లో రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీ బాల్ రాజ్ పర్యవేక్షణలో ఇన్స్ పెక్టర్ జి. రాజేందర్ గౌడ్ నేతృత్వంలో ట్రాఫిక్ పోలీసులు స్వాధీనం చేసుకున్న 42 వాహనాలకు సంబందించిన సైలెన్సర్లను ధ్వంసం చేశారు. వాటి విలువ రూ.10లక్షల వరకు ఉంటుందని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ జి.రాజేందర్ గౌడ్ తెలిపారు. శబ్ద కాలుష్యాన్ని చేసే సైలెన్సర్లను పెట్టుకుని ద్విచక్ర వాహనాలను నడిపే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన ట్రాఫిక్ ట్రైనింగ్ స్కూల్ సిబ్బంది ఆధ్వర్యంలో మైలారేదేవుపల్లి శ్రీ చైతన్య హై స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ నిబందనలపై అవగాహన కల్పించారు. సేఫ్ ఇండియా స్కూల్ ప్రోగామ్ లో భాగంగా ఈ అవగాహన కల్పించారు.

**అత్తాపూర్ లో....**

శ్రీ చైతన్య అత్తాపూర్ శాఖలో సేఫ్ ఇండియా లో బాగంగా రోడ్డు భద్రత, రహదారులు గురించీ జి. గురువయ్య, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, సిహెచ్. మల్లేశ్వరరావు, రాఘవేందర్ చారి, జి.మల్లేశ్వర్ లు వారి అమూల్యమైన సందేశాన్ని విద్యార్థులందరికి అర్ధం అయ్యేలా చక్కగా వివరించారు ఇందులో బాగంగా రోడ్డు పై ప్రయాణించేటప్పుడు కొన్ని నియమాలు తప్పనిసరిగా పాటించాలి లేదంటే తీవ్రపరిణామాలు ఎదుర్కోవాలిసి రావచ్చు ఇంకా కొన్నిసార్లూ ప్రాణాలు కూడా కోల్పోయే అవకాశం వుంటుంది అని పిల్లలకి వీడియో లు చూపించి చెప్పడం జరిగింది పిల్లలు కూడా శ్రద్ధగా విన్నారు. కార్యక్రమం లో ప్రిన్సిపాల్ పుష్ప,,, డీన్ రాజేందర్ , శారదా మాత, మీనా పాల్గొన్నారు.





స్కై ఫుడ్ పరిశ్రమలో తనిఖీలు చేస్తున్న గ్రేటర్ ఫుడ్ సేఫ్టీ అధికారులు

తనిఖీలు చేస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు

# ఉడంగడ్డలోని స్కై ఫుడ్ పరిశ్రమలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

బుద్వేల్, నవంబరు29(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ ఉడంగడ్డ సమీపంలోని కృష్ణారెడ్డి నగర్ లో గల స్కై ఫుడ్ పరిశ్రమపై గ్రేటర్ దక్షిణ మండలం ఫుడ్ సేఫ్టీ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు. పరిశ్రమకు అనుమతులు ఉన్నప్పటికీ అపరిశుభ్రమైన వాతావరణంలో చాక్లెట్లు తయారు చేస్తున్నట్లు కనుగొన్నారు. చాక్లెట్లు తయారీకి ఉపయోగిస్తున్న ముడిసరుకు ఎక్కడి నుంచి తీసుకు వస్తున్నారు ....దాన్ని ఎప్పటి వరకు వాడొచ్చు అనే వివరాలు లేవన్నారు. 950 కిలోల కోకో పౌడర్, 75 కిలోల షుగర్ కోటేడ్ సోంపు స్వాదీనం చేసుకున్నారు. వాటిని పరీక్షల కోసం ల్యాబ్ కు పంపించారు.



రైతులతో సమావేశమైన డాక్టర్ తారా సత్యవతి

## చిరుదాన్యాల పంటలను పండించే వారికి అధిక లాభాలు

బుద్వేల్, నవంబరు29 (ప్రభాత ఉదయం): చిరుదాన్యాల పంటలను పండించడంలో రైతులు మెళకువలు పాటించాలని, పండించిన అనంతరం వాటిని ప్రాసెస్ చేసి వివిధ రకాల అహార పదార్థాలుగా విక్రయిస్తే అధిక లాభాలు వస్తాయని రాజేంద్రనగర్ లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్ (ఐఐఎంఆర్) డైరెక్టర్ డాక్టర్ టి.తారా సత్యవతి అన్నారు. ఉత్తర్ ప్రదేశ్ కు చెందిన 44మంది చిరుదాన్యాలు పండించే రైతులకు రాజేంద్రనగర్ లోని ఐఐఎంఆర్ లో గురు, శుక్ర వారాలలో శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో ఉత్తరప్రదేశ్లో ఏ రకం చిరుదాన్యాలు పండించాలి.. ఎవరి సహయం తీసుకోవాలి.. పండించిన తర్వాత వాటిని ఎక్కడ అమ్మాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. చిరుదాన్యాలు పండించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ క్షేత్రానికి తీసుకువెళ్లి చూపించారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా చిరుదాన్యాలకు మంచి డిమాండ్ ఉందన్నారు. చిరుదాన్యాలను పండించిన అనంతరం వాటిని ప్రాసెసింగ్ చేసి విక్రలు స్తే అధిక లాభాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ఎ.శ్రీనివాస్, డాక్టర్ సం గప్ప, డాక్టర్ సేవానాయక్, అసిస్టెంట్ చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ డాక్టర్ మహేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలి..

రాజేంద్రనగర్: పదవ తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పునరాలోచించాలని రాజేంద్రనగర్ మండల ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మా) డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎం. ప్రభాకరాచారి, శరవన్ కుమార్ లు ఓ ప్రకటనలో కోరారు. ప్రస్తుతమున్న గ్రేడింగ్ విధానాన్ని విద్యా సంవత్సరం మధ్యలో పూర్తిగా మార్చివేసి 100 మార్కుల రాత పరీక్షలు నిర్వహిస్తామని ప్రకటించడం విద్యార్థులకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన ఆరు నెలల తర్వాత వార్షిక పరీక్షలకు మూడున్నర నెలల ముందు పరీక్షల విధానాన్ని మార్చడం తగదని, విద్యా సంవత్సరం ఆరంభంలో నే వంద మార్కుల విధానాన్ని ప్రవేశపెట్టినట్లయితే అందుకు అనుగుణంగా విద్యార్థులు సన్నద్ధమవుతారని, విద్యా సంవత్సరం మధ్యలో తీసుకున్న అకస్మాత్తు నిర్ణయంతో విద్యార్థులు మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురవుతారని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే 20 మార్కులకు సంబంధించిన అంతర్గత పరీక్షలు (ప్రాజెక్టులు, నోట్స్ రాయడం) పూర్తయ్యాయని మిగతా 80 మార్కుల రాత పరీక్ష కోసం విద్యార్థులు సన్నద్ధం అయ్యే సమయంలో ప్రభుత్వ నిర్ణయం పెనుబారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఏ కార్పొరేట్ పాఠశాలలకు అనుకూలం...**

విద్యా సంవత్సరం మధ్యలో పదవ తరగతి పరీక్షల గ్రేడింగ్ విధానాన్ని ఎత్తివేసి, కార్పొరేట్ పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వం రెడ్ కార్పెట్ వేసిందని ట్రస్మా నేతలు ఎం. ప్రభాకరాచారి, శరవన్ కుమార్ లు అభిప్రాయపడ్డారు. వంద మార్కుల విధానంతో కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు మార్కుల జాతరతో ప్రచారానికి తెరలేపుతాయని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా బడ్జెట్ పాఠశాలల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తగిన నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు.



అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

## రాంబాగ్ హుడా కాలనీలో శ్రీ అయ్యప్ప స్వామీ మహా పడి పూజ

బుద్వేల్, నవంబరు 29 (ప్రభాత ఉదయం): అత్తాపూర్ రాంబాగ్ హుడా కాలనీలో గురువారం రాత్రి అయ్యప్ప స్వామీ మహా పడి పూజ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కత్తి స్వామీ రాజుగౌడ్ ఆధ్వర్యంలో ఈ పూజలు ఏర్పాటు చేశారు. పూజా కార్యక్రమాలలో కొత్త రఘు గౌడ్ గురుస్వామి, లంగర్ హౌజ్ బాపూనగర్ సంబాల మైసమ్మ ఆలయం సన్నిదానం గురుస్వాములు, కర్రింగుల గోపిగౌడ్, సంతోష్కుమార్, బి.శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలి

రాజేంద్రనగర్, నవంబర్ (ప్రభాత ఉదయం) పదవ తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పునరాలోచించాలని రాజేంద్రనగర్ మండల ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మా) డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎం. ప్రభాకరాచారి, శరవన్ కుమార్ లు ఓ ప్రకటనలో కోరారు. ప్రస్తుతమున్న గ్రేడింగ్ విధానాన్ని విద్యా సంవత్సరం మధ్యలో పూర్తిగా మార్చివేసి 100 మార్కుల రాత పరీక్షలు నిర్వహిస్తామని ప్రకటించడం విద్యార్థులకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన ఆరు నెలల తర్వాత వార్షిక పరీక్షలకు మూడున్నర నెలల ముందు పరీక్షల విధానాన్ని మార్చడం తగదని, విద్యా సంవత్సరం ఆరంభంలో నే వంద మార్కుల విధానాన్ని ప్రవేశపెట్టినట్లయితే అందుకు అనుగుణంగా విద్యార్థులు సన్నద్ధమవుతారని, విద్యా సంవత్సరం మధ్యలో తీసుకున్న అకస్మాత్తు నిర్ణయంతో విద్యార్థులు మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురవుతారని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే 20 మార్కులకు సంబంధించిన అంతర్గత పరీక్షలు (ప్రాజెక్టులు, నోట్స్ రాయడం) పూర్తయ్యాయని మిగతా 80 మార్కుల రాత పరీక్ష కోసం విద్యార్థులు సన్నద్ధం అయ్యే సమయంలో ప్రభుత్వ నిర్ణయం పెనుబారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ కార్పొరేట్ పాఠశాలలకు అనుకూలం...విద్యా సంవత్సరం మధ్యలో పదవ తరగతి పరీక్షల గ్రేడింగ్ విధానాన్ని ఎత్తివేసి, కార్పొరేట్ పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వం రెడ్ కార్పెట్ వేసిందని ట్రస్మా నేతలు ఎం. ప్రభాకరాచారి, శరవన్ కుమార్ లు అభిప్రాయపడ్డారు. వంద మార్కుల విధానంతో కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు మార్కుల జాతరతో ప్రచారానికి తెరలేపుతాయని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా బడ్జెట్ పాఠశాలల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తగిన నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు.



మాగనూరు పాఠశాలను సందర్శించడానికి వెళ్తున్న రాష్ట్ర మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షురాలు కామ్రేడ్ ప్రేమ్ పావని

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన భోజనం ఏర్పాటు చేయాలి

**రాష్ట్ర మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షురాలు కామ్రేడ్ ప్రేమ్ పావని**

నారాయణపేట, నవంబర్ 29 (ప్రభాత ఉదయం): జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండలం కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ పరిధిలో గత తొమ్మిది రోజుల క్రింద విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ ఘటన పై విచారణ జరిపించాలని రాష్ట్ర మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షురాలు కామ్రేడ్ ప్రేమ్ పావని డిమాండ్ చేశారు. నారాయణపేట మాగనూరు లో జరిగిన ఘటనను తెలుసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షురాలు కామ్రేడ్ ప్రేమ్ పావని, డిప్యూటీ జర్నల్ సెక్రెటరీ ఎస్ విజయలక్ష్మి , రాష్ట్ర నాయకులు వనంపల్లి జైపాల్ రెడ్డి , నారాయణపేట జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షులు చౌడాపూర్ శ్రీనివాస్ , మధ్యాహ్న భోజన సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేష్ , ఎఐటియుసి మండల కార్యదర్శి నరసింహులు లు శుక్రవారం స్కూల్ దగ్గరికి వెళ్లడం జరిగింది. ప్రధానోపాధ్యాయుని కలిసి వివరాలు సేకరించేందుకు పోవడం జరిగింది. పోలీసులు పర్మిషన్ లేదని స్కూల్ లోపలికి వెళ్లకుండా నాయకులను అడ్డుకోవడం జరిగింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోలీసులతో ప్రశ్నించే ఉద్యమకారులను అణచివేయడం సరి అయింది కాదని మండిపడ్డారు. అధికారుల నిర్లక్ష్యంతో ఈ సంఘటన జరిగిందని అన్నారు. ముకి పోయిన పురుగులు పడ్డ బియ్యాన్ని విద్యార్థులకు వండి పెట్టడానికి అధికారులు ఇచ్చినారు. మధ్యాహ్న భోజన కార్మికులు బియ్యం బాగాలేవని చెపినా కూడ వినిపించుకోకుండా మేము ఇచ్చినవే వండమని చెప్పడం జరిగింది. ఫుడ్ ఫైజన్ అయిందని మధ్యాహ్న భోజన కార్మికులను తొలగించిన కార్మికులని విధుల నుండి తొలగించడం అన్యాయం అన్నారు. వెంటనే తొలగించిన కార్మికులని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.






వైజ్ఞానిక టూర్‌లో పాల్గొన్న విద్యార్థులు..

విద్యార్థులు

## నగరంలోని వైజ్ఞానిక ప్రాంతాలను సందర్శించిన విద్యార్థులు

బుద్వేల్, నవంబరు29(ప్రభాత ఉదయం): క్యాప్ జెమినీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఎస్ఆర్ఎఫ్ ఫౌండేషన్, స్టెమ్ ఎడ్యుకేషన్ ల ఆధ్వర్యంలో ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు గురువారం నగరంలోని ఆర్ట్ గ్యాలరీ, ప్లాంటోరియం, మ్యూజియం ల ను సందర్శించారు. విద్యార్థులలో వైజ్ఞాన పరిజ్ఞానాన్ని పెంపొందించడానికి ఈ పర్యటన సాగింది. శివరాంపల్లి, బుద్వేల్ నార్సింగ్, హైదరాకోట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ పర్యటనలో పాల్గొన్నారు.





బుద్వేల్ శ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో జరిగిన పూజలులో పాల్గొన్న భక్తులు

కుంకుమార్చనలో పాల్గొన్న మహిళా భక్తులు

## బుద్వేల్ శ్రీ కట్టమైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు

బుద్వేల్, నవంబరు 29 (ప్రభాత ఉదయం): బుద్వేల్ టీచర్స్ కాలనీలో గల శ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో కార్తీకమాసం ఆఖరి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆరు గంటల కు సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. ఉదయం నుంచి అనం తరం లలిత సహస్రనామ పారాయణం, అమ్మవారికి కుంకుమార్చనలు, కార్తీక దీపాలంకరణ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు కోరని శ్యామ్, కోరని నరేందర్, పోతురాజు రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో కుట్రల వెనుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం ఉంది

**ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కేటీఆర్‌పై కొండా సురేఖ ఆరోపణలు**

హైదరాబాద్, నవంబర్ 29 (ప్రభాత ఉదయం): బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై మంత్రి కొండా సురేఖ సంచలన ఆరోపణలు చేశారు. గురుకులాల్లో కుట్రల వెనుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం ఉందని ఆమె ఆరోపించారు. గతంలో ఆయన గురుకులాల కార్యదర్శిగా పని చేశారని గుర్తు చేశారు. తన అనుచరులనే సిబ్బందిగా నియమించుకున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో గురుకులాల కుట్రల వెనుక ఆయన హస్తం ఉందన్నారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ... సంక్షేమ హాస్టళ్లను గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. హాస్టళ్లలోని విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక హాస్టల్లో ఓ విద్యార్థిని చనిపోయిందన్నారు. బాధిత విద్యార్థినికి ప్రత్యేక వైద్య సదుపాయం అందించామన్నారు. దురదృష్టవశాత్తూ చనిపోయిందన్నారు. ఆమె మృతిపై రాజకీయం చేయవద్దని కోరారు. బీఆర్ఎస్ హయాంలో హాస్టళ్లలో భోజనంలో పురుగులు వచ్చేవన్నారు. సంక్షేమ హాస్టళ్లలో సదుపాయాలు కొరవడినా బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. విద్యార్థిని మృతిని రాజకీయం చేయవద్దని కోరారు. కేటీఆర్ ఏదో తప్పు చేసినట్లున్నాడని, అందుకే జైలుకు పోతానని పదేపదే అంటున్నాడని మంత్రి అన్నారు.

# ప్రజల గుండెల్లో కేసీఆర్ అంటేనే ఎనలేని అభిమానం

## గద్వాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విజయవంతమైన దీక్షాదివస్ కార్యక్రమం

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 29(ప్రభాత ఉదయం)ప్రజల గుండెల్లో మాత్రం కేసీఆర్ అంటేనే ఎనలేని అభిమానం ఉందని మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ ఆంజనేయ గౌడ్ లు అన్నారు. శుక్రవారం గద్వాల జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దీక్ష దివస్ కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. దీక్షా దివాస్ సందర్భంగా గద్వాలలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ ఆంజనేయ గౌడ్ లు పాల్గొన్ని ప్రసంగించారు. తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' అని నినాదమిచ్చి రాష్ట్ర సాధన కోసం మృత్యువును సైతం ముద్దాడేందుకు కేసీఆర్ తెగించిన రోజు నవంబర్ 9 అని చెప్పారు. తెలంగాణ ప్రజలే శ్వాసగా, తెలంగాణ ప్రజల ప్రయోజనాలే పరమావధిగా ఉద్యమం సాగించి.. స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన సందర్భమన్నారు. ఇన్నేండ్లు గడిచినా ఆ నాటి పరిస్థితులు ఇంకా తన ముందు కదలాడుతూనే ఉన్నాయని పేర్కొన్నారు. తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ త్యాగాల ఫలం తెలంగాణ, కేసీఆర్ ఉద్యమ ఫలితం తెలంగాణ అని అన్నారు. ఎన్నో అబద్ధపు హామీలు, ఆరు గ్యారంటీలు మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ వాళ్లు అధికారంలోకి వచ్చారు. తెలంగాణలో ఏ వర్గాన్ని కాంగ్రెస్ పాలన గురించి అడిగినా సరే బోరున ఏడుస్తున్నారన్నారు. గురుకులాలల్లో విద్యార్థులకు కనీసం సరైన భోజనం పెట్టలేక వాళ్లు చనిపోతున్న పరిస్థితి నెలకొందని, కాంగ్రెస్ పాలనకు విజయోత్సవాలు ఎందుకని వారు ప్రశ్నించారు. వ్యవసాయాన్ని తొలిముఖ్యమంత్రి కేసీఆర్ పండుగలా చేస్తే.. సీఎం రేవంత్ రెడ్డి దాన్ని నాశనం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర తొలిముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో రైతుబంధు, రైతుభీమా, చేపపిల్లలు, గొర్రె పిల్లల పంపిణీ, దళితబంధు, బీసీబంధు అమలు చేస్తే సిఎం రేవంత్ ఆ పథకాలు అమలు చేస్తున్నారా? అని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడం లేదని, మహిళలకు రూ. 2500 భృతి, రూ. 4వేల పింఛన్, రైతు భరోసా కింద రూ. 15వేల పెట్టుబడి సాయం, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలకు సాయం, అన్ని పంటలకు బోనస్‌ను మరిచిపోయారని ఆరోపించారు.పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేసిన ఘనత తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కి దక్కుతుందన్నారు. గత పది ఏళ్లలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకొచ్చారని కెసిఆర్ నాయకత్వాన్ని రాష్ట్ర ప్రజలు మరోసారి బలపరిచేందుకు సిద్ధంగా ఉన్నారని ప్రతి గులాబీ సైనికుడు రాజలేని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు విజయుడు, వడ్డెపల్లి, అలంపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ లు కరుణసూరి, మనోరమ్మ, అయిజ మున్సిపల్ చైర్మన్ దేవన్న, మాజీ జెడ్పీటిసి బాసుశ్యామల, బీఆర్ఎస్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, బాసు హన్మంతు నాయుడు, పటేల్ విష్ణువర్దన్ రెడ్డి,కుర్వ విజయ్ కుమార్, ఆర్.కిశోర్, రంగు సుమలత, మోనేష్, తిరుమల్, గంజిపేటరాజు, మల్లికార్జున్, కుర్వపల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్



వైజ్ఞానిక ప్రదర్శనను తిలకిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ లు

## వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో దోహదం: ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి

శంషాబాద్, నవంబర్ 29(ప్రభాత ఉదయం) వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థుల కు భవిష్యత్తులో ఎంతో దోహదపడతాయని ఎమ్మెల్సీ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం శంషాబాద్ మండలంలోని నరుడలో ఓయాసిస్ పాఠశాలలో 52వ జిల్లా స్థాయి పాఠశాల వైజ్ఞానిక ప్రదర్శన,12వ ఇన్స్పైయిర్ సైన్స్ ఫెయిర్ ప్రాజెక్టుల ప్రదర్శనను కలెక్టర్ సి.నారాయణరెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, డీఈవో సుశీందర్రావు, విద్యార్థులు ఉపాధ్యాయులు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రదర్శనను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



ఉప్పరపల్లి వద్ద బి ఆర్ ఎస్ జెండా ఎగరవేస్తున్న ధర్మారెడ్డి

## ఉద్యమ నేత కెసిఆర్‌తోనే ప్రత్యేక రాష్ట్రం సాధ్యమైంది

### రాజేంద్రనగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి

రాజేంద్రనగర్, నవంబర్29(ప్రభాత ఉదయం) తెలంగాణ వచ్చుడు లేక కెసిఆర్ సచ్చుడో అనే అనే నినాదంతో ఉద్యమించి ఉద్యమనేత కేసీఆర్ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని రాజేంద్రనగర్ డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు కో రెడ్డి ధర్మారెడ్డి శుక్రవారం తెలంగాణ సాధన కోసం అమరణ నిరాహార దీక్ష కు పూనుకున్న రోజు సందర్భంగా రాజేంద్రనగర్ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం ఉప్పరపల్లి (182 పిల్లర్) దగ్గర దీక్షదివాస్ సందర్భంగా పార్టీ జెండా ఎగరవేసి ఘనంగా దీక్ష దివస్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి వ్యాఖ్యానిస్తూ.. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పదివేలలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత ఉద్యమ నేత మాజీ సీఎం కేసీఆర్ కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు ప్రీతం రాజ్, సుబ్బారావు,నవీన్ కుమార్,గిరిబాబు, ఇద్రిస్, నరేందర్ రెడ్డి, జగన్, ప్రసాద్ గౌడ్, మనోహర్,సుల్తానా, అకిరా నందన్, యశోదమ్మ, దినేష్,బాలు, రాజు గౌడ్,సరిత, సారంగపాణి,, ఉదయ్ రెడ్డి, బి టి శీను,కమల్, కాళ్లి, శ్రావణ్ కుమార్, మనీ కాంత్ రెడ్డి, చిన్న వెంకటేష్, శివ,లక్ష్మణ్ మారి, పార్టీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు

## హార్వెస్టర్‌ను ఢీ కొని వ్యక్తి మృతి

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 29(ప్రభాత ఉదయం)హార్వెస్టర్ ను ఢీకొన్న ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటన శుక్రవారం ధరూర్ మండలంలోని పారుచ్చర్ల గ్రామ శివారులో జరిగింది. ధరూర్ పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. గద్వాలకు చెందిన వడ్డే బీసన్న(34) రాయచూరులో కూలి పని ముగించుకుని గద్వాలకు బైక్ పై తిరిగి వస్తున్నాడు. వరి కోతలు ముగించుకొని పార్చర్ల గ్రామ స్టేజ్ వైపు వస్తున్న ఓ హార్వెస్టర్ వాహనాన్ని మూలమలుపు వద్ద ద్విచక్ర వాహనదారుడు ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గద్వాల ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్యతో పాటు కూతురు, కుమారుడు ఉన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇంటి సామాగ్రి దగ్ధం

### లక్షల రూపాయల కాలిపోయిన సామాగ్రి



విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కు కాలిపోయిన ఇంటి సామాగ్రి

కొత్తకోట, నవంబర్ 29(ప్రభాత ఉదయం) విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇంటి సామాగ్రి దగ్ధమైన సంఘటన కొత్తకోట మండలం రామకృష్ణాపురం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తకోట మండలం రామకృష్ణాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఎండి మైబు ఇంట్లో ఫ్రిడ్జ్ పేలి పవర్ షార్ట్ సర్క్యులేషన్ రావడం వల్ల ఇంట్లో మంటలు చెలరేగాయి. దీంతో ఇంట్లో ఉన్న టీవీ వస్తువులు అన్ని కాలిపోయాయి. అయితే ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఈ ఘటన చోటు చేసుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ విషయం తెలుసుకున్న సీనియర్ నాయకులు భీమ్ రెడ్డి బాధితున్ని ఫోన్ ద్వారా పరామర్శించి విషయాన్ని దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే జిఎంఆర్ వెంటనే ఫోన్ ద్వారా కొత్తకోట తాసిల్దార్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. బాధితుడి కి జరిగిన నష్టపరిహారం ప్రభుత్వం నుండి అందజేస్తామని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. బాధితుడికి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందచేయాలని సీనియర్ నాయకులు భీమ్ రెడ్డి వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.

## మతాలకతీతంగా ఖాజా పాషా అయ్యప్ప స్వాములకు అన్న వితరణ



అయ్యప్ప స్వాములకు అన్నం వడ్డిస్తున్న కాజా పాషా

నందిగామ,నవంబర్ 29 (ప్రభాత ఉదయం) రంగారెడ్డి జిల్లా నందిగామ మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో శుక్రవారం మధ్యాహ్నం ప్రముఖ షాద్ నగర్ వార్తా స్టాఫ్ రిపోర్టర్ కాజా పాష దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి, మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, హాజరయ్యారు. కాజా పాషా అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా గొప్ప విషయమని మనలో ఉన్న చెడును సైతం త్యాగం చేసి సజ్జనులుగా పరోపకార బుద్ధితో, శాంతియుత జీవితం గడుపుతూ సమాజ శ్రేయస్సు కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధంగా ఉండి జీవించాలనేదే ఈ అయ్యప్ప స్వాముల దీక్ష అని నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, పాత్రికేయులు, కాజా పాష కుటుంబ సభ్యులు, అయ్యప్ప దేవాలయ కమిటీ సభ్యులు, సిబ్బంది, పాల్గొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం ప్రముఖ పాత్రికేయులు కాజాపాష దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం వితరణ చేపట్టారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి, మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, హాజరయ్యారు. కాజా పాషా అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా గొప్ప విషయమని మనలో ఉన్న చెడును సైతం త్యాగం చేసి సజ్జనులుగా పరోపకార బుద్ధితో, శాంతియుత జీవితం గడుపుతూ సమాజ శ్రేయస్సు కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధంగా ఉండి జీవించాలనేదే ఈ అయ్యప్ప స్వాముల దీక్ష అని నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, పాత్రికేయులు, కాజా పాష కుటుంబ సభ్యులు, అయ్యప్ప దేవాలయ కమిటీ సభ్యులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## ౬౦ దాటారంటే మీరు చాలా అదృష్టవంతులు

**ఎందుకంటే 100 కి 11 మంది మాత్రమే 60 దాట గలుగుతున్నారు. ఏడు మంది మాత్రమే 65 దాటి 70 చేర గలుగు తున్నారు.**

**మీరు ఆనందంగా ఉండడానికి పది చిట్కాలు**

**1. దప్పిక అనిపించినా లేకున్నా నీరు తాగుతూ ఉండాలి రోజు కనీసం రెండు లీటర్ల నీళ్లు తాగాలి.**

**2. ఆడతారో, తిరుగుతారో, నాట్యం చేస్తారో మీ ఇష్టం కదులుతూ ఉండండి. లేకపోతే కీళ్ల న్నీ బిగుసుకుపోతాయి .**

**3 . బ్రతకడానికి తినండి తినటానికి బ్రతకకండి పిండి పదార్థాలు బాగా తగ్గించి ప్రోటీన్లు ఎక్కువగా ఉన్న పోషకాహారం తినండి. ముఖ్యంగా రాత్రిపూట పిండి పదార్థాలు బాగా తగ్గించాలి**

**4. వీలైనంత వరకు నడవండి లేదా సైక్లింగ్ చేయండి 100 నుంచి 200 మీటర్ల దూరం వాహనం వాడకండి, నడవండి. అపార్ట్మెంట్లో ఉండే వాళ్ళు ఎలివేటర్ వాడొద్దు రైల్వేస్టేషన్లలో ఎస్క లేటర్లు వాడొద్దు వాహనాలు వాడొద్దు. మెట్లు ఎక్కండి రాంప్ పై నడవండి**

**5. కోపం తగ్గించండి. తక్కువ మాట్లాడండి. మీ నివాస ప్రాంతంలో “ కోప నిషేధ స్థలం “ బోర్డు పెట్టండి. అది మీకు కోపం రాకుండా ఉంచుతుంది. మీ చుట్టూ ఉన్నవారికి కూడా గుర్తు చేస్తూ ఉంటుంది.**

**6. ధనం పై వ్యామోహం వదిలిపెట్టండి జీవనానికి అవసరమైనంత వరకు మాత్రమే సంపాదించాలి డబ్బు వెంట మీరు పరిగెత్తకండి డబ్బు మీ వెంట పరిగెత్తాలి .**

**7 మీరు కోరుకున్నది దక్కకపోతే బాధపడకండి. నిన్ను నీవు దూసించుకో వద్దు. దానిని మర్చిపోండి.**

**8 డబ్బు, తెలివి, సౌందర్యం, అధికారం, కులం, పదవి వీటి వల్ల అహంకారం పెరుగుతుంది దీనిని వదిలిపెట్టాలి దీనికోసం పై వాటిపై నియంత్రణ సాధించాలి. వినయంగా ప్రజలతో ప్రేమగా ఉండాలి. ఆనందంగా నవ్వుతూ గడపాలి అప్పుడే నువ్వు ఆరోగ్యంగా ఆనందంగా ఉంటావు.**

**9. తెల్ల జుట్టు గురించి ఆందోళన వద్దు. కాళ్ల అనుమతించి నంతకాలం యాత్రలు చేయండి ఆనందంగా ఉండండి తెల్లజుట్టు వార్ధక్యానికి సంకేతం కాదు.**

**10. అందరితో స్నేహంగా కలిసి మెలిసి ఉండండి ఒక్కోక్కప్పుడు చిన్నవారే మనకు ఎన్నో విషయాలు నేర్పిస్తారు . నేను పెద్దవాడిని అందరు నాకు నమస్కరించాలి, గౌరవించాలి అని ఆశించకండి కనిశ్ఛబ్దంగా ఉన్న వారిని కూడా ఆప్యాయంగా పలకరించండి.**

**ఈ 10 చిట్కాలు పాటించండి.**

**గమనించండి మన జీవితం ఎంత హాయిగా, ఆనందంగా, యవ్వనంగా గడిచి పోతుందో**

- ప్రభాత ఉదయం



Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.